నేటి దినపత్రిక

# సూర్య

www.suryatelugudaily.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, మహబూబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ

శుక్రవారం | 16 | ఫిబ్రవరి | 2024 | పేజీలు : 10


## సమ్మక్క సారలమ్మలకు పుట్టింటి ఒడిబియ్యం సమర్పించిన బయక్కపేట చంద వంశస్థులు

తల్లులకు ప్రత్యేక పూజలు

2 లో





# ఎన్నికల బదిలీలు

లోక్ సభ ఎన్నికల ముందు స్థానచలం




హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార యంత్రాంగం అవసరమైన అన్ని ఏర్పాట్ల లో నిమగ్నమైంది. శాసన సభ హడావుడి ముగిసీ ముగియగానే లోక్ సభ ఎన్నికల సందడి మొదలైంది. ఉన్నతాధికారుల ఆదేశాలతో జిల్లా యంత్రాంగం ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం చేసుకుంటోంది. గత అసెంబ్లీ

మిగతా 2లో..

# సమ్మక్క సారలమ్మలకు చందన సుగంధ మాలలు పట్టు వస్త్రాలు

అమ్మలకు అరుదైన గౌరవ కానుక సమర్పించిన మంత్రి సీతక్క

తాడువాయి ఫిబ్రవరి 15 మెజర్ న్యూస్ సూర్య: తెలంగాణ కుంభ మేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మలకు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి కేరళ రాష్ట్రం నుండి ప్రత్యేకంగా తయారు చేయించి తెప్పించిన చందన మాలలు సుగంధ హారాలు, పట్టు వస్త్రాలను రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క చేతుల మీదగా గురువారం మేడారంలో



సమ్మక్క సారలమ్మ వనదేవతలకు సమర్పించినట్లు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి తెలిపారు. సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న అనంతరం మంత్రి సీతక్క చేతుల మీదగా అమ్మలకు నూతన వస్త్రాలు చందన సుగంధ మాలలను సమర్పించారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ అమ్మలను దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతరగా గుర్తింపు పొందిన మేడారం జాతరకి తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్,ఛత్తీస్ ఘడ్,

మిగతా 2లో..

## మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం



8 లో

## సమ్మక్క సారలమ్మలకు చందన సుగంధ మాలలు,పట్టు వస్త్రాలు

### అమ్మలకు అరుదైన గౌరవ కానుక

### సమర్పించిన మంత్రి సీతక్క

### జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి సౌజన్యంతో

మొదటి పేజీ తరువాయి..

ఒరిస్సా సహా ప్రపంచ నలుమూలల నుండి కోటి మందికి పైగా భక్తులు వస్తారని ఆయన అన్నారు. ఇంతటి విశిష్టత ఉన్న మేడారం వన దేవతలకు కేరళ రాష్ట్రం నుండి సుగంధ హస్త కళాకారులతో ప్రత్యేకంగా రూపొందించిన సుగంధ హారాలు, చందన మాలలు, పట్టు వస్త్రాలను జాతర సమయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క చేతుల మీదగా అమ్మలకు బహుకరించటం తనకు ఎంతో సంతోషంగా ఉందని సాంబశివరెడ్డి తెలిపారు. సమ్మక్క సారలమ్మలకు లభించిన అరుదైన గౌరవ కానుకగా తాను భావిస్తున్నట్లు,అమ్మలకు సేవ చేసే అదృష్టం కలిగినందుకు సాంబ శివ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క సమ్మక్క సారలమ్మలకు సుగంధ మాలలు చందన హారాలు పట్టు వస్త్రాలు సమర్పించిన సాంబశివరెడ్డి ని అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, పి సి సి సభ్యురాలు రవళి రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగా కళ్యాణి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ లచ్చు పటేల్ నూతన కార్యవర్గ సభ్యులు వికాస్ అగ్రి ఫౌండేషన్ డైరెక్టర్లు నేలపట్ల శేషారెడ్డి, చెట్టుపల్లి తిరుపతిరావు, కార్యాలయ సిబ్బంది పసుపు లేటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మలకు పుట్టింటి ఒడిబియ్యం సమర్పించిన బయక్కపేట చంద వంశస్థులు

తాడ్వాయి ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ సూర్య : సమ్మక్క సారలమ్మ మాహ జాతరలో భాగంగా సమ్మక్క దేవత పుట్టింటి వారసులు అయిన బయక్కపేట గ్రామ చంద వంశస్థులు పుట్టింటి నుంచి ఓడి బియ్యం సమర్పించారు.ధూప,దీప నైవేద్యాలతో,డోలు వాయిద్యాల చప్పుళ్ల మధ్య అమ్మవారి గద్దెల వద్దకు చేరుకొని పసుపు, కుంకుమ, పూలు,పండ్లు నూతన వస్త్రాలు బెల్లం కొబ్బరి కాయలు ఓడి బియ్యం సమర్పించారు. సమ్మక్క దేవత పూజారు లలో ఒకరయిన చంద బాబురావు తనయులు చంద పర్మయ్య, చంద గోపాలరావు, చంద స్వామి,శ్రవణ్ కుమార్,కళ్యాణ్ కుమార్, రవి,గౌరీశంకర్, నవీన్ ఆధ్వర్యములో ఆదివాసీ సంస్కృతి సంప్ర దాయాల ప్రకారం పుట్టింటి నుండి ఒడిబియ్యం తీసుకువచ్చారు.ఈ కార్యక్రమములో కులపెద్దలు,కొడళ్లు, అడబిడ్డలు చంద వంశీయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి



మరిపెడ, ఫిబ్రవరి 15,మేజర్ న్యూస్ (సూర్య): బంజారల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి ఉత్సవాలను మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు.మండలంలోని బోట్యాతండా గ్రామపంచాయతి పరిధిలోని జమ్మికుంట తండా సేవాలాల్ మహరాజ్ గుడిలో ఈ ఉత్సవాలను ఆ కమిటీ అధ్యక్షుడు గుగులోత్ బోజ్యానాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి, యల్లంపేట కాంగ్రెస్ నాయకుడు కొండం దశరథ, లంబాడీ నాయకులు విజయ్,బానోతు కిషన్ సింగ్, సేవలన్స్ అధ్యక్షులు భోజన నాయక్ ఉపాధ్యక్షులు వెంకటేష్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ హరిలాల్ ఆంగోత్ వెంకటి,శంకర్ ,డిఎస్ చంద్రు ,జాటోత్ మాన్సింగ్ ,డిఎస్ మోహన్ ,బానోతు హేమ,ధరావత్ వెంకన్న,గుగులోతు శ్రీను,అంగోతు రవి,డిఎస్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల బదిలీలు



మొదటి పేజీ తరువాయి..

ఎన్నికల ముందు పోలింగ్ విధులతో ప్రత్యక్షంగా సంబంధం ఉన్న పలు శాఖల అధికారుల బదిలీ లు జరిగాయి. ఇందులో పోలీస్ , రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల్లోని అధికారులతో పాటు ఇతర అధికారులు ఉన్నారు. ఏప్రిల్ లో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధనల ప్రకారం మళ్లీ బదిలీలకు ప్రభుత్వ శ్రీకారం చుట్టింది. అయితే అధికారులు నిబంధనల మేరకు పకడ్బందీగా ఎన్నికల నిర్వహణపై దృష్టి సారించారు. ఉమ్మడి జిల్లాలో ని వరంగల్, మానుకోట లోక్ సభ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై అధికారులు పక్కా ప్రణాళిక రూపొందిస్తున్నారు హనుమకొండ జిల్లా రెండు నియోజకవర్గాల పరిధి లో ఉంది. వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాలు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ధర్మసాగర్ మండలంవరంగల్ లోక్సభ పరిధిలో ఉండగా, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి,కమలాపూర్ మండలాలుకరీంనగర్ లోక్ సభ పరిధిలో ఉన్నాయి. అదేవిధంగా మానుకోట లోక్ సభ పరిధిలో ములుగు, నర్సంపేట, మహబూబాబాద్, డోర్నకల్‌తో పాటు భద్రద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లెందు, పినపాక, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇటీవల నిర్వహించిన పోలింగ్ కేంద్రాలతో పాటు కొత్తగా ఎక్కడైనా పోలింగ్ కేంద్రాలు అవసరం ఉన్నాయా అన్న దానిపై అధికారులు ఇప్పటికే వివరాలు సేకరించారు.

### బదిలీలు షురూ....

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రభుత్వం బదిలీలకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ఎక్సైజ్, అడిషనల్ కలెక్టర్లు, పోలీస్, ఎంపిడిఓలు, తహశీల్దార్లను, పంచాయతీ తదితర శాఖ అధికారులను బదిలీ చేసింది. అదికాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలువురు జెడ్పీ సీఈవో లు, డిఆర్డిఓలు, అడిషనల్ డిఆర్ఓలు, డిపిఓలను బదిలీ చేశారు. హనుమకొండ జడ్పి సీఈఓగా విద్యుల్లత , ములుగు జడ్పి సీఈఓగా ఎస్. వెంకటేశ్వరరావు, ములుగు డిఆర్డిఓగా శ్రీనివాస్కుమార్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా డిఆర్డిఓగా పి . నరేష్ , మహబూబాబాద్ జిల్లా డిఆర్డిఓగా డి. పురుషోత్తం, వరంగల్ డిఆర్డిఓగా జే. కౌసల్య దేవి, వరంగల్ జిల్లా పరిషత్ డిప్యూటి సీఈఓగా సాహితిమిత్ర, ములుగు అడిషనల్ డిఆర్డిఓగా స్టీవెనెల్, భూపాలపల్లి అడిషనల్ డిఆర్డిఓగా వసుమతి, హనుమకొండ జిల్లా పంచాయతీ అధికారిగా లక్ష్మీ రమాకాంత్, ములుగు డిపిఓగా వనం జగదీశ్వర్, జనగామ జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓగా సరిత, భూపాలపల్లి డిపిఓగా నారాయణరావు నియమితులైన్నారు. వరంగల్ డిర్డిఓగా పని చేసిన ఎం. సం పత్ రావు జగిత్యాల జిల్లా డిఆర్డిఓగా బదిలీ చేశారు. అదేవిధంగా ఎక్సైజ్ శాఖలో ప్రభుత్వం ఇద్దరు డిప్యూటి కమిషనర్లతో పాటు 14 మంది ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారులను బదిలీ చేశారు. అదేవిధంగా ఎక్సైజ్ సిఐలు, పోలీస్ డిపార్ట్మెంట్లో కూడా బదిలీలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

### ఏర్పాట్లు షురూ....

అధికారులు పక్కా ప్రణాళి కతో జిల్లాలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై పక్కా ప్రణాళిక రూపొందించారు. మొదటి దశ ఈవీఎం తనిఖీ చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఇప్పటికే 16 మంది నోడల్ అధికారులను నియమించారు. పరకాల, వరంగల్ పశ్చిమ నియో జకవర్గాలకు ఎంసీసీ, ఎఫ్ఎస్టీఈ, ఎస్ఎస్టీఈ , వీఎస్టి , వీవీటి , ఈఈఓ , అకౌంట్ తదితర బృందాలు ఏర్పాటయ్యాయి. వీటితో పాటు రెండు సెగ్మంట్లకు కలిపి 51 మంది సెక్టోరియల్ అధికారులను నియమించినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

# ప్లాస్టిక్ ఫ్రీ జాతరగా నిర్వహించాలి



తాడువాయి ఫిబ్రవరి 15 మెజర్ న్యూస్ సూర్య: మేడారంలో పారిశుద్ధ్య నిర్వహణ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి అనసూయ సీతక్క, పంచాయతి రాజ్ కమిషనర్ అనిత రామచంద్రన హాజరై గురువారం మేడారంలోని హరిత హోటల్ సమావేశం మందిరంలో ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అనసూయ సీతక్క, పంచాయతి రాజ్ కమిషనర్ అనిత రామచంద్రన్ ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్లాస్టిక్ ఫ్రీ జాతరగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జాతర సమయం దగ్గర పడుతున్న తరుణంలో భక్తుల తాకిడి రోజురోజుకి పెరుగుతుంది కాబట్టి అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని అన్నారు. భక్తులకు ముఖ్యంగా నిరంతరం త్రాగు నీరు అందిచలని అన్నారు. జాతర లో జాతర ముగిసిన అనంతరం కూడా ముమ్మరంగా పారిశుధ్య పనులు కొనసాగించాలని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన పంచాయతీ రాజ్ కమిషనర్ మాట్లాడుతూ జాతరలో విధులు నిర్వర్తించే అధికారులు చిత్త శుద్ధి తో సమన్వయంతో సేవలు అందించాలని జాతరలో ముఖ్యంగా గద్దెల ప్రాంగణంలో బెల్లం కొబ్బరికాయలు శుభ్రం చేయాలని అలాగే జంపన్న వాగు సమీపం లో భక్తుల తలనీలాలు కూడా శుభ్రం చేయాలని అన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది మిషనరీ యంత్రాల ద్వారా నిరంతరం విధులు నిర్వహించాలని అన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ జిల్లాల నుంచి జాతర విధులుకు వచ్చే ఉద్యోగులు తప్పనిసరిగా 19 తేదీన సంబంధిత జోనల్ అధికారులకు రిపోర్ట్ చేయాలి అని అన్నారు.జాతర లో పారిశుధ్య పనులు చేయడం కోసం 10 సెక్టార్లు, 60 సబ్ సెక్టార్స్ గా విభజించడం జరిగింది అని డి పి ఓ, డి ఎల్ పి ఓ ల ఆధ్వర్యం లో పారిశుధ్య పనులు జరుగుతాయని ఫీల్ లో ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు.

అదనపు కలెక్టర్ పి శ్రీజ మాట్లాడుతూ అధికారులకు కేటాయించిన జోన్ లలో విధులు నిర్వహించాలని ప్రతి జోన్ కు ఎం పి ఓ స్థాయి అధికారి నీ కేటాయించడం జరిగింది అని జాతర సమయంలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శబరిష్ , డి పి ఓ లు , డి ఎల్ పి ఓ, వివిధ జిల్లాల జోనల్ అధికారులు పాల్గొన్నారు.

# సేవాలాల్ గొప్ప సమాజ సేవకుడు



## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి,15,మేజర్ న్యూస్ (సూర్య): గిరిజను (లంబాడీ)ల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గొప్ప సమాజ సేవకులని వారి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ నడవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కోరారు.గురువారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయ సమావేశం మందిరంలో సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకలను ప్రభుత్వ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ ఘనంగా నిర్వహించింది. సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ అధికారులు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ అంటే ధర్మానికి ప్రతిరూపమని, గిరిజనులకు దశా దిశా నిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి అని కారణజన్ముడని కొనియాడారు.1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా రాంజీ నాయక్ తండాలో సేవాలాల్ మహారాజ్ జన్మించారనిజంతుబలికి తీవ్ర వ్యతిరేకి గా నిలిచారన్నారు.సంచార జీవనం కొనసాగిస్తూ బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా సిద్ధాంతానికి పునాదులు వేశారన్నారు.ప్రజల కోసం ధర్మ ప్రచారం ఆర్థిక సంస్కరణలు చేపట్టి మతమార్పిడులను అరికట్టడం తో పాటు జాతిని సన్మార్గంలో నడిపించేందుకు కృతకృత్యులయ్యారన్నారు.కులమతాలకు అతీతంగా కలివిడిగా ఉండేవారని ధైర్య సహాసాలకు ప్రతీకలని తరతరాలుగా



జాతి వివక్షతకు గురవుతూ ఆర్థిక సామాజిక రాజకీయ అభివృద్ధిలో వెనుకబడి ఉన్న లంబాడాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని భావించారన్నారు. సేవాలాల్ అందరివాడని ధర్మానికి కట్టుబడి పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో , రెవెన్యూ అదనపు కలెక్టర్ డేవిడ్ గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఎర్రయ్య జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సమాజ శ్రేయస్సు కోసంచూపించిన మార్గం ఆదర్శనీయం

### తహసిల్దార్ కొడిచింతల రాజు

### తండాలో ఘనంగా భోగ్ బండారో



నెల్లికుదురు ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ (సూర్య): హిందూ ధర్మ గొప్పతనం, విశిష్టతలను తెలియజేయడానికి అవతరించిన సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ అనిశ్రీ జగదాంబఅమ్మవారి,శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ గుగులోతు జాదు నాయక్ అన్నారు. గురువారం మండలంలోనిరత్తి రామ్ తండాగ్రామ శివారుజా దు తండాలోశ్రీ జగదాంబ అమ్మవారిఅభయ ఆంజనేయస్వామి ఆల యంలోలంబాడీల ఆరాధ్య దైవమైన సంతు సేవాలాల్ మహారాజు 285వ జయంతిఉత్సవాలనుఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తహసిల్దార్ కోడి చింతల రాజు,నరసింహుల పేట జడ్పిటిసిభూక్య సంగీత,ఎంపీటీసీ గుగులోతు మదన్లాల్,ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా నాయకులుగుగులోతు శంకర్,మాజీ ఉపసర్పంచ్ గుగులోతుబుజ్జి సెట్రామ్,మాజీ జెడ్పిసిహెచ్ వెంకటేశ్వర్లు,తీపి టిఎఫ్ మండల అధ్యక్షులు గుగులోతు బాలు నాయక్,ఉపాధ్యాయులు లక్ష్మణ్ నాయక్, బిక్కునాయక్,లు పాల్గొని ఆలయంలో భోగ్ బండారోనిర్వహించి ప్రత్యేక పూజలుచేసి మహా అన్నదానం నిర్వహించారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### అసెంబ్లీకి రాకుండా కేసీఆర్ సభలు నిర్వహించడం హాస్యాస్పదం

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగే సతీష్



గూడూర్ ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ (సూర్య) ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగే సతీష్ అన్నారు ఈ మేరకు ఆయన గురువారం గూడూరులో విలేకరులతో మాట్లాడారు. టిఆర్ఎస్ ప్రభుత్వం గడిచిన పదేళ్లలో రాష్ట్ర ప్రజల కోసం, నిరుద్యోగ యువత కోసం, రైతుల కోసం ఏం చేసిందని ప్రశ్నించారు . ప్రాజెక్టుల పేరుతో అక్రమంగా సంపాదించుకున్న కెసిఆర్ ,హరీష్ రావు ,కేటీఆర్ నేడు ప్రజా సంక్షేమం గురించి మాట్లాడడం సిగ్గుచేటుగా ఉందన్నారు పదేళ్ల కుటుంబ పాలనలో తెలంగాణ ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, ముఖ్యంగా నిరుద్యోగ యువత రోడ్డున పడిందని ఆవేదన వ్యక్తం చేశారు టిఆర్ఎస్ ప్రభుత్వం పై నమ్మకం లేకనే తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారని అన్నారు ప్రభుత్వం పై టీఆర్ఎస్ నాయకులు తెలంగాణలో అద్భుతం సృష్టించామని గొప్పలు చెప్పిన సీఎం కేసీఆర్ కు నేడు మేడిగడ్డ పరిస్థితి కనిపించడం లేదా అని అన్నారు. కట్టెలో కాలేవరకు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని బహిరంగ సభలో కేసీఆర్ మాట్లాడడం సిగ్గుగా ఉందన్నారు. ప్రజలపై మమకారం ఉంటే ప్రజా సమస్యలపై నిజంగా పోరాటం చేయాలనుకుంటే అసెంబ్లీ సమావేశాలకు ఎందుకు హాజరు కావడం లేదని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కనబడని ప్రజా సమస్యలు అధికారం పోగానే వారికి కనపడుతున్నాయా అని అన్నారు. టిఆర్ఎస్ .ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల ను అమలు చేయడంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ,అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు .ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులు తమ పద్ధతి మార్చుకొని నడుచుకోవాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజల చేతుల్లో దెబ్బలు తినక తప్పదని ఆయన హెచ్చరించారు.



# ఆంగ్ల భాష డ్రామా పోటీల్లో జిల్లా విజేతలుగా ములుగు పల్లి జిల్లా పరిషత్ విద్యార్థులు

### విద్యార్థులను అభినందించిన : దేవనేని బాలరాజు

మహ ముత్తారం, ఫిబ్రవరి 15, మేజర్ సూర్య న్యూస్: ఆంగ్ల భాష ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి డ్రామా పోటీలు నిర్వహించారు.. ఈ డ్రామా పోటీలలో మహ ముత్తారం మండలం ములుగు పల్లి జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులు డ్రగ్ అడిక్షన్ పర్యావసనాలు అంశంపై మొదటి బహుమానం పొందినట్లు ఆంగ్లభాష ఉపాధ్యాయ సంఘం మహాముత్తారం మండల కన్వీనర్ దేవినేని బాలరాజు తెలిపారు. బహుమతి పొందిన విద్యార్థినిలు తాళ్లపల్లి రిషిత, చిర్ర సౌజన్య, తాళ్లపల్లి అనురాధ, చిర్ర అన్విత, మంద స్టెనీల అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని బాలరాజు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి, దాసరి రాజేంద్రప్రసాద్, జోరు సంతోష్, సదానందం, గుగ్గిల రమేష్, కుక్కల పున్నం, దేవేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ 285వ జన్మదిన వేడుకలు



గూడూరు ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్( సూర్య): మండల కేంద్రంలో గురువారం రోజున సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 'శ్రీ శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ '285 వ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారుఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బంజార (గోర్ ) జాతి ఉన్నతి కోరుకుంటూ, తాను మందు, మాంసాహారాలకు దూరం ఉంటూ, జంతుబలి చేయకూడదని, సంచార జీవనం కొనసాగిస్తూ బ్రతుకుతున్న బంజార సమాజానికి స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవించాలని 'హితబోధ ' చేసేవారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉత్సవకమిటి అధ్యక్షులు అంగోతు ధర్మనాయక్ ప్రధాన కార్యదర్శులు భూక్య సురేష్ నాయక్ , వాల్యానంద కన్నె గురు స్వామి , గౌరవ అధ్యక్షులు భూక్య బాలు నాయక్ , వాంకుడొత్ భరత్ నాయక్ వాంకుడోత్ గోపినాధ్ , అతిధులు గా నునావత్ రమేష్ నాయక్ , వాంకుడోత్ కొమ్మాలు ఉపాధ్యాయులుశ్రీ వాంకుడోత్ రాముడు గారు, హెచ్ శ్రీనివాస్ బి వీరన్న గారు, బి మంగీలాల్ కిషన్ , వీరన్న, మంగ్యా గ,రాజ్ కుమార్ , ఉపాధ్యాయినిలు వనజ గారు, విజయ , రజిత ,స్థానిక హెడ్ కానిస్టేబుల్ బిచ్య గారు, ఎంపీడీవో ఆఫీస్ నుండి కరణ్ సింగ్ హెల్త్ డిపార్ట్మెంట్ నుండి మెడికల్ ఆఫీసర్ సర్దార్ మండలంలోని పంచాయతీ కార్యదర్శి లు, మాజీ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అరుదుగా దొరికే ఏ బి పాజిటివ్ రక్తధానం చేసిన లక్క మహేష్, షాకిరా



ఏటూరునాగారం ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ సూర్య: వ్యక్తిత్వం వారి వర్గం. మంచితనం వారి లక్షణం. విలువలు విశ్వసనియతకు నిలువెత్తు రూపం వారు. సహాయం చేయడమే వారి సంతోషం. ఇబ్బందుల ఉన్నవారి కన్నీళ్లు తుడవడమే వారిలో ఉన్న దైవత్వం. వారే ఏటూరునాగారం కు చెందిన లక్క మహేష్ – షాకిరా దంపతులు గురువారం రోజున ఏటూరునాగారం సామజిక హాస్పిటల్ లో నర్సింహాసాగర్ గ్రామం కు చెందిన మెరుగు లలిత అనే డెలివరీ మహిళకు అత్యవసరం గా అరుదుగా దొరికే ఏ. బి పాజిటివ్ రక్తం కావాలి అనే విషయం తెలీసుకొని, హాస్పిటల్ వెళ్లి రక్తదానం చేసి మరో సారి మానవత్వం చాటు కున్నారు. పేషంట్ బంధువులు లక్క మహేష్ – షాకిరా దంపతు లకు శాలువాతో సత్కరించి ధన్యవాదములు తెలియచేసారు.

## మహాదేవపూర్ ఎంపీడీఓగా వెంకటేశ్వర్లు



మహాదేవపూర్, ఫిబ్రవరి 15. మేజర్ న్యూస్ సూర్య: మహాదే వపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కే, వెంకటేశ్వర్లు గురువారం భాద్యతలు చేపట్టారు, ఇక్కడ పనిచేసిన రవీంద్రనాథ్ ఆదిలాబాద్ జిల్లా కు బదిలీపై వెళ్లారు,కే వెంకటేశ్వర్లు మహబూ బాబాద్ జిల్లాలో పనిచేసి బదిలీపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ఎంపీడీఓ గా భాద్యతలు స్వీకరించారు.

## పారిశుద్ధ కార్మికులకు సన్మానం



మహాదేవపూర్, ఫిబ్రవరి.15. మేజర్ న్యూస్ సూర్య: పంచాయతీ రాజ్ ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమం లో భాగంగా చంద్రుపల్లి గ్రామ పంచాయితీ లో స్థానిక పారిశుద్ధ కార్మికుడు దుర్గం జగదీశ్ తో పాటు పారిశుద్ధ కార్మికులను గ్రామ కార్యదర్శి గ్రామ పెద్దల శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో స్థానిక మాజీ సర్పంచ్ జాడి సురేందర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోదారి మల్లయ్య అంకయ్య గ్రామ ప్రజలు స్థానిక క్షేత్ర సహాయకులు సోదారి సమ్మయ్య,మాజీ వార్డ్ సభ్యులు రాజు సడవలి.రాజబాబు. పంచాయతీ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు



మహాదేవపూర్, ఫిబ్రవరి15, మేజర్ న్యూస్ సూర్య: మండల అభివృద్ధి పనులకొరకు జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల నుండి మండలానికి 2కోట్ల రూపాయల నిధులు కేటాయించిన ఐ టి, శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు మహాదేవపూర్ జడ్పీటీసీ గుడాల అరుణా శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు, మహాదేవపూర్ మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుక పోతున్న మంత్రి శ్రీధర్ బాబుకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## మతోన్మాదుల పట్ల ఉక్కు పాదం మోపాలి

### జై భీమ్ హనుమకొండ జిల్లా కన్వీనర్ తాళ్లపల్లి విజయ్

వడ్డేపల్లి ఫిబ్రవరి 15( సూర్య న్యూస్): జై భీమ్ కార్యాలయంలో హనుమకొండ జిల్లా కన్వీనర్ తాళ్ల పెల్లి విజయ్ మాట్లాడుతూ, రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజవర్గంలో జన్వాడ గ్రామంలో చర్చిపై మరియు దళితులపై దాడి చేసిన మతోన్మాదులను వెంటనే అరెస్ట్ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులతోపాటు నాన్ బేలబుల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం ..ఒకపక్క మసీదుల మీద దాడి ,మరోపక్క చర్చిల మీద దాడి, మరోపక్క రైతుల మీద దాడి, ఇంకోపక్క దళితుల మీద దాడి, ఎటు పోతుంది దేశం అని విమర్శించినారు మొన్న హనుమకొండ జిల్లా భీమారం గ్రామం నుండి స్కూల్ చిన్నపిల్లలను సిస్టర్ వాళ్లు రామప్ప కు పిక్నిక్ తీసుకువెళ్తే అక్కడ పార్కులో భోజనం చేస్తున్న పిల్లలను గమనించి క్రిస్టియన్ పిల్లలు ఉన్నట్టున్నారు అనుకొని వారి వద్దకు వెళ్లి భోజనం చేస్తున్న పిల్లలను లేపి అక్కడనుండి వెళ్లగొట్టారు. అవసరమైతే దెబ్బలు కూడా కొడతామని బెదిరించారు ఏం నేర్చుకుంటుంది ఈ సమాజం ఏం నేర్పుతున్నారు పాలకులు ఇదేనా మన సంస్కృతి ఒకపక్క లౌకిక రాజ్యం అంటూ కొన్ని మతాల ప్రజల మీద దాడి చేస్తున్న మతోన్మాదములపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. జన్వాడ గ్రామంలో ఉన్నటువంటి చర్చిలోనికి రాత్రి సమయంలో మతోన్మాద గుండాలు ప్రవేశించి అక్కడ ఉన్న దళితులు అందరిపై ఇనుప రాడ్లతో, కర్రలతో విచక్షణ రహితంగా దాడి చేసి బీభత్సం సృష్టించినారు .చర్చిలో ఉన్న వస్తువులన్నిటిని ధ్వంసం చేసినారు. దాడికి పాల్పడిన వారు అగ్ర కులస్తులు కావడంతో ఆర్థిక బలం అంగ బలం ఉండడంతో ఇప్పటివరకు వారిపై ఎటువంటి కేసులు నమోదు చేయలేదని అనేక సంఘాలు ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఎంతటి వారైనా దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టాలని, ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారు స్పందించి మత సామరస్యతను కాపాడి మరో మణిపూర్ లా కాకముందే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు ఇల్లందుల భాస్కర్, తాళ్ల పెల్లి యోబు, మధు, పవన్ ,ఏలియా ,శంకర్, వేమన్న, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ భారత్ బంద్‌కు బైక్ ర్యాలీ నిర్వహించిన అఖిలపక్షం

### కార్మిక పరిశ్రామిక గ్రామీణ సమ్మె జయప్రదానికి పిలుపు

బయ్యారం ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో అఖిలపక్ష ఆధ్వర్యంలో గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయాలని అఖిలపక్ష నాయకులు కోరుతూ ఈరోజు బయ్యారం మండల కేంద్రంలోని సంత రోడ్డు నుండి బయ్యారం పురవీధుల గుండా మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మెయిన్ రోడ్డు పై గ్రామీణ భారత్ బంద్ నుద్దేశించి కార్మిక సంఘాలు, రైతు సంఘాల,నాయకులు మాట్లాడుతూ ,కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా, కార్మికుల సమ్మె గ్రామీణ బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన 10 సంవత్సరాల కాలంలో రైతాంగ కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి మతోన్మాదంతో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ దేశ





సంపదను,వారికి అప్పజెప్తున్నారని అన్నారు. కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చి నాలుగు కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి ఎనిమిది గంటల పని దినాలను 12 గంటలు పని దినాలుగా చేయటం కోసం కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాస్తున్నారని అన్నారు.అదేవిధంగా రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు మంగళవారం ఢిల్లీలో రైతులపై బిజెపి ప్రభుత్వం జరిపిన దాడిని ముక్తకంఠంతో ఖండించారు. రేపు జరగబోయే కార్మిక పారిశ్రామిక సమ్మె గ్రామీణ బందును జయప్రదం చేయాలని ఈ బందుకు అందరూ సహకరించాలని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు గౌని ఐలయ్య, ఏఐకేఎంఎస్ రాష్ట్రనాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మండ రాజన్న,ఐఎఫ్టియు జిల్లాప్రధాన కార్యదర్శి బిల్లా కంతి సూర్యం, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు సారిక శ్రీను, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాదంశెట్టి నాగేశ్వరరావు, ఏఐకేఎంఎస్ మైబాద్ జిల్లా అధ్యక్షులు సనప పొమ్మయ్య, ఏఐకేఎంఎస్ మండల నాయకులు, తోకలవెంకన్న,మురళి ,బిందె కళింగ రెడ్డి, ఐ ఎఫ్ టి యు నాయకులు శీలంశెట్టి వెంకన్న,గుర్రం పూర్ణ,మందనపు రాజు,తదితరులు పాల్గొన్నారు..

# సంతు సేవాలాల్ ఆశయాలు ఆదర్శనీయం..!

**బంజరాలను చైతన్యవంతం చేసిన మహనీయుడు**

**ఝాన్సీ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికిన బంజారా మహిళలు**

**సేవాలాల్ కు ప్రత్యేక పూజలు నిర్వహణ**

**మహిళలతో కలిసి నృత్యాలు చేసిన ఝాన్సీ రెడ్డి**

**సేవలాల్ ఆశయాలను కొనసాగించాలి**

**పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి**

**హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



పాలకుర్తి, పిబ్రవరి 15 (మేజర్ న్యూస్ సూర్య): గిరిజన సమాజాన్ని మేల్కొలుపుతూ ప్రజలందరిని చైతన్యవంత చేసిన సంతు సేవాలాల్ ఆశయాలు ఆదర్శనీయమని పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకల సందర్భంలో పాలకుర్తి మండలంలోని దర్దేపల్లి శివారు టిఎస్కే తండా, పెద్దతండా లో గిరిజన మహిళలు, సోదరులు ఝాన్సీ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. బంజారా మహిళలతో కలిసి ఝాన్సీ రెడ్డి నృత్యాలు చేశారు.సేవాలాల్ జయంతి వేడుకల్లో భాగంగా సాధువుల అధ్వర్యం లో జరిగిన జయంతి మరియు భోగ్ బండారో కార్యక్రమంలో ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సేవాలాల్ మహరాజ్ బాల్య దశనుండే గోవులను తన మురళి గానంతో మేపడం, శబ్దభేరి విద్యతో ఆవుల సంరక్షణ చూసుకునే వారన్నారు. బంజారా ప్రజల్లో ఆధ్యాత్మిక చింతనను నింపి ప్రజల్లో చైతన్యం తెస్తూ, మనోధైర్యమును నింపిన యుగపురుసుడు అని కొనియాడారు.నిజాం సామ్రాజ్యాన్ని తన ఆధ్యాత్మిక శక్తితో గడగడా లాడించి పేరీ ఉద్యమానికి శ్రీకారం చిట్టిన క్రాంతివీరుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమార్ గౌడ్, ఓ బి సి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ పులి గణేష్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్,నియోజకవర్గ నాయకులు బొమ్మిశెట్టి ఎల్లేష్, కామారపు సునీల్, జిల్లా,నియోజకవర్గ, మండల, గ్రామ, కాంగ్రెస్ నాయకులు, గిరిజన సోదరి సోదరులు, అనుబంధ సంఘ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.





# ఏళ్ల నాటి కల నేడు నెరవేరింది



బయ్యారం ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని పద్మశాలి కమ్యూనిటీ హాల్ అంగరంగ

**అంగరంగ వైభవంగా ప్రారంభమైన పద్మశాలి కమ్యూనిటీ హాల్**

వైభవంగా ప్రారంభోత్సవం చేసుకుంది. కమిటీ హాల్ను మహబూబాబాద్ జిల్లా చైర్పర్సన్ ఆంగోత్ బిందు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ ఆంగోత్ బిందు మాట్లాడుతూ , పద్మశాలి కులస్తులు ఎన్నో ఏళ్ల కలగా ఉన్న కమిటీ హాల్ను ఐకమత్యంతో సమిష్టిగా కృషిచేసి నేడు భవన ప్రారంభోత్సవాన్ని చేసుకోవడం అభినందనీయం అని వారన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాగే ఐక్యమత్యంతో మీ హక్కుల సాధన కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. అదేవిధంగా పద్మశాలి కమ్యూనిటీ హాల్ సభ్యులు మాట్లాడుతూ గతంలో కుల సంఘాల మీటింగ్లు పెట్టుకోవాలంటే అక్కడ ఇక్కడ అని వెతుక్కోవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆ పరిస్థితి మళ్లీ రాకూడదని భవన నిర్మాణానికి నాంది పలికామని, అలా అంచలంచలుగా భవన నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో నెరవేర్చుకోడానికి, ఎన్నో వేయ ప్రయాసల ఓర్చి నేడు ప్రారంభోత్సవం,చేసుకోవడం చాలా ఆనందదాయకమైన విషయమని కమిటీ సభ్యులు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో పద్మశాలి కమ్యూనిటీ హాల్ కమిటీ సభ్యులు,రాజకీయ ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి నియోజకవర్గ గొర్రెల మేకల సంఘం అధ్యక్షులుగా మాదం కొమరయ్య



టేకుమట్ల ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాల పల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రా ఘువపూర్ గ్రామానికి చెందిన మాదం కొమరయ్యను భూ పాలపల్లి నియోజకవర్గం గొర్రె ల మేకల సంఘం అధ్యక్షు లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ట్లు తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సందన వేణి మహేందర్ యాదవ్ గురువా రం తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్య క్షులు సందన వేణి మహేందర్ యాదవ్ చేతుల మీదుగా గొర్రెల మేకల సంఘం భూపాలపల్లి నియోజకవర్గం అధ్యక్షులుగా మాదం కొమురయ్యకు నియామక పత్రం అందజేశారని, ఈ సందర్భంగా ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేందర్ యాదవ్ మాట్లాడుతూ మారుమూల రాఘవపూర్ గ్రామానికి చెందిన మాదం కొమురయ్య గొర్రెల మేకల సంఘం బలోపేతానికి ఎంతగానో కృషి చేశారని, మాదం కొమురయ్య యాదవ్ గొర్రెల మేకల సంఘం భూపాలపల్లి నియోజకవర్గ అధ్యక్షుడుగా కొనసాగుతూ రాబోయే రోజుల్లో సంఘం అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేయాలనివారు సూచించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గొర్రెల మేకల సంఘం భూపాలపల్లి నియోజకవర్గం అధ్యక్షులు మాదం కొమురయ్య యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో గొర్రెల మేకల సంఘం అధ్యక్షులుగా నియమించిన మండల జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులకు నా ప్రత్యేక ధన్యవాదాలు అని, రాబోయే రోజుల్లో గొర్రెల మేకల సంఘం బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని మాదం కొమురయ్య యాదవ్ అన్నారు.

## చిట్యాల తహశీల్దారుగా ప్రహ్లాద్ బాధ్యతలు స్వీకరణ



చిట్యాల, ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్: చిట్యాల మండల తహశీల్దారు గా ప్రహ్లాద్ గురువారం తహశీల్ కార్యాలయం లో బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ తహసిల్దార్ గా పని చేసిన సుమన్ పెద్దపల్లి జిల్లాకు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండల తహశీల్దారు గా పని చేసిన ఆర్ ప్రహ్లాద్ చిట్యాల తహశీల్దారు గా నియమించారు. గురువారం చిట్యాల తహశీల్దారు గా ప్రహ్లాద్ బాధ్యతలు స్వీకరించారు. తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ప్రహ్లాద్ ను డిప్యూటీ తహశీల్దారు శివతేజ, రెవెన్యూ ఇన్ సెక్టర్ భాస్కర్ల రాజు, సీనియర్ అసిస్టెంట్ సాయి, జూనియర్ అసిస్టెంట్ బందెల ప్రేమ్ కుమార్, రామకృష్ణ, శశి, రాజు, సిబ్బంది శాలువతో సన్మానించి స్వాగతం పలికారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పట్టభద్రులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

### తహసిల్దార్. బి. వెంకటరమణ



తొర్రూర్ ఫిబ్రవరి. 15 .మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ మండలంలోని అన్ని గ్రామాల పట్టభద్రులు ఖమ్మం వరంగల్ నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నిక కోసం పట్టభద్రులు ఓటు హక్కును నమోదు చేసుకోగలరు. ఫామ్ 18 నింపి ఆఫ్లైన్లో గాని ఆన్లైన్లో గాని ఓటు హక్కును పొందగలరు. ఓటు హక్కు నమోదు కొరకు మార్చి 24 తుది గడువుగా నిర్ణయించడమైనది.. ఏప్రిల్ నాలుగో తారీఖున ఓటర్ లిస్ట్ విడుదల చేస్తామని తొర్రూర్ తహసిల్దార్ బి వెంకటరమణ గారు తెలిపినారు ..పట్టభద్రులు అందరు విధి గా ఓటు హక్కును అప్లై చేసుకుని ఓటు హక్కును, ఎమ్మెల్సీ ఎన్నికలలో వినియోగించుకోగలరు. అని పత్రికా ప్రకటనలో తెలిపినారు.

### సేవాలాల్ మహారాజ్ జయంతిన సెలవు ప్రకటించినందుకు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదములు

### సేవాలాల్ సేన బయ్యారం మండల అధ్యక్షురాలు అజ్మీర కల్పనా సునీల్ నాయక్



బయ్యారం ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ (సూర్య): బయ్యారం మండల కేంద్రం స్థానిక బస్టాండ్ సెంటర్లో సేవలాల్ సేన మహిళా అధ్యక్షురాలు అజ్మీరా కల్పనా సునీల్ నాయక్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి లంబాడి సామాజిక వర్గం ముఖ్యపాత్ర పోషించిందని, ఎన్నో సంవత్సరాలగా కాంగ్రెస్ పార్టీని ఆదరించుకుంటు వస్తున్న లంబాడి సామాజిక వర్గానికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని, తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల జనాభా ఉన్న మాకు జనాభా నిష్పత్తి ప్రకారం మంత్రివర్గంలో స్థానం కల్పించి మాకు మేలు చేయాలని కోరారు.

### కాటారం ఎంపీడీవోగా అడ్డూరి బాబు బాధ్యతల స్వీకరణ



కాటారం, ఫిబ్రవరి 15, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల ఎంపీడీవో గా అడ్డూరి బాబు గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలం నుంచి ఆయన బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ ఎంపీడీవో గా విధులు నిర్వహించిన ఎంపీడీవో ఎం శంకర్ నాయక్ వరంగల్ జిల్లాకు బదిలీ అయ్యారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోను ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు షగిర్ ఖాన్, మల్లికార్జున్, రాజశేఖర్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి అంతర్గత మార్కుల పరిశీలన



మరిపెడ,ఫిబ్రవరి 15,మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మరిపెడ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు తానం చర్ల, సెయింట్ ఆగస్టిన్, భారతి విద్యా మందిర్, వీరారం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అనంతరావు, రామ్మోహన్ వెంకన్న ల తనిఖీ బృందం అంతర్గత మార్కుల పరిశీలన చేశారు. విద్యార్థుల అభ్యసన సామర్ధ్యాలను పరీక్షించే రికార్డులను తనిఖీ చేశారు. రికార్డులతో పాటు విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాత్మక పద్ధతులను వివరించే చార్ట్ ల వివరాలను తనిఖీ బృంద సభ్యులు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పలువురి విద్యార్థుల అభ్యసన సామర్ధ్యాలను పరిశీలించారు .ఈ సందర్భంగా అనంతరావు మాట్లాడుతూ మార్చి నెలలో జరగనున్న పబ్లిక్ పరీక్షల దృష్ట్యా తొలుత పదో తరగతి విద్యార్థుల సామర్ధ్యాన్ని పరిశీలించేందుకు అంతర్గత మార్కుల పరిశీలన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తానంచర్ల హెచ్ఎం అనిత, సెయింట్ అగస్టిన్ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఫ్రాన్సీ, వీరారం హెచ్ ఎమ్ లక్ష్మీ నిర్మల, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# అవయవ దానం మరొకరికి ప్రాణ దానం

### సదాసాయ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్

### మెడికల్ కళాశాల విద్యార్థులకు అవయవదానంపై అవగాహన

గణపురం ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ సూర్య: అవయవదానం తో మరొకరికి ప్రాణదానం చేయొచ్చని సదాసాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రావణ్ కుమార్ అన్నారు గురువారం జిల్లా వైద్య కళాశాలలో అవయవదానంపై మొదటి సంవత్సరం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే భూపాలపల్లి వైద్య కళాశాలలో విద్యార్థులకు అవగాహన నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరిని అవయవదానంపై చైతన్యపరచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రమాదాలు ఆపదల సమయంలో అవయవదానం ఎంతో ఉపయోగపడుతుందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి ప్రజలను చైతన్యవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జీవన్ దాన్ ట్రస్ట్ సీనియర్ ట్రాన్స్ ప్లాంట్ కోఆర్డినేటర్ డాక్టర్ భానుచందర్ కార్యదర్శి భీష్మాచారి, జనరల్ సెక్రెటరీ లింగమూర్తి, వైద్య కళాశాల ప్రిన్సిపల్ రాజ్ దేవుడే, భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్. వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థి



చిట్యాల, ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన చిరంజీవి రాష్ట్ర స్థాయి సైన్స్ కవిత పోటీలకు ఎంపికైనట్లు ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీరాం రఘుపతి తెలిపారు. భూపాలపల్లి లో నిర్వహించిన కవితా పోటీలో మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగ తి చదువుతున్న ఓ చిరంజీవి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొంది రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి స్థాయికి ఎంపికైన విద్యార్థి చిరంజీవిని ఎంఈఓ కోడెపాక రఘుపతి, ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి గిరగాని కృష్ణ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, బొమ్మ రాజమౌళి, రాంనారాయణ, శంకర్, విజయలక్ష్మి, ఉస్మాన్ అలీ, సదయ్య, నీలిమా, కల్పన, సరళ, సుజాత, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరలో ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేధం

### ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలి

### జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు రతన్ సింగ్ ఠాగూర్

ఆత్మకూర్ ఫిబ్రవరి 15,(సూర్య న్యూస్): ఈనెల 21వ తేదీ నిర్వహించనున్న మేడారం మహా జాతరలో ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేధం అన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరికి భాగస్వామ్యం ఉండాలని హనుమకొండ జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాగూర్ అన్నారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలో మేడారం జాతరలు ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలని పాంప్లెట్ ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం రతన్ సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ భక్తులకు అవగాహన కలిగించేందుకు చర్యలు చేపట్టామన్నారు. అందులో భాగంగానే అన్ని మండల కేంద్రాల్లో ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలపైన ప్రజలకు వివరించారు. ప్లాస్టిక్ వాడకాన్ని బదులు స్టీల్ పాత్రలు గాజు సీసాలు గ్లాసులు వాడాలన్నారు. అలాగే ప్రకృతి సిద్ధంగా లభించే ఇస్తారు ఆకులు మట్టి పాత్రలు, ఆకుల దొప్పలు పేపర్ తో తయారు చేసిన సంచులను వెదురు బుట్టల వాడకంఅలవాటు చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల సమాజానికి అనేక అనర్థాలు సంభవిస్తున్నాయని పర్యావరణ దెబ్బతిని సమతుల్యత లోపిస్తోందన్నారు. ప్లాస్టిక్ వల్ల మానవాళికే కాకుండా జంతు



జీవజాలాల మనుగడకు నష్టం వాటిల్లుతోందన్నారు. మానవాళికి ప్రాణాంతక వ్యాధులైన క్యాన్సర్ వచ్చే ప్రమాదాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, బండ కాళిదాస్ సారంగపాణి గౌడ్ రవి రాజులతో పాటు ఆత్మకూరు మండల అధ్యక్షులు సముద్రాల విజేందర్, ప్రధాన కార్యదర్శి కొండ బత్తుల వేణుగోపాల్, ఉపాధ్యక్షులు పొగాకుల అనిల్ ,కోశాధికారి సముద్రాల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం

తాడ్వాయి ఫిబ్రవరి 15 మెజర్ న్యూస్ సూర్య : మేడారంలో నూతనంగా ఏర్పాటైన ట్రస్ట్ బోర్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచా యితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరై చైర్మన్ సభ్యులను సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేడారం జాతరకు వచ్చే భక్తులకు అసౌకర్యాలు కలగ కుండా అన్ని ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం చేసిందని గత నెలరోజులుగా భక్తులు లక్షలాదిగా తల్లులను దర్శించు కోవడానికి వస్తున్నారని జాతర సమీపిస్తున్న నేపథ్యంలో అధికారులు





అన్ని విధాలుగా సిద్దంగా ఉన్నారని నూతన కమిటీ చైర్మన్, డైరెక్టర్లు అందరినీ సమన్వయము చేసుకొని జాతర విజయవంతం చేయాలి అని చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ఆర్రెం లచ్చు పటేల్ తో పాటు డైరెక్టర్లకు సూచించి శుభా కాంక్షలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గా రావు, డైరెక్టర్లు,జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, సొసైటీ చైర్మన్ పులి సంపత్ ,మాజీ సర్పంచ్ సునీల్ దోర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పాఠాలు బోధించిన కలెక్టర్ భవిష్ మిశ్రా



### చదువు మి భవిష్యత్తును నిర్ణయిస్తుంది

### ప్రభుత్వ భూములు అన్యాక్రాంతానికి గురికాకుండా పరిరక్షించాలి

### మండల అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

కాటారం, ఫిబ్రవరి 15, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా ఆకస్మిక తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులకు బోర్డుపై గణితం, ఫిజిక్స్, బయో సైన్స్ పాఠాలను బోధించారు. వచ్చే నెలలో జరిగే పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి మెరుగైన ఫలితాలు సాధించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు కోరారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతానికి గురికాకుండా చూడాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్ సమీపంలోనీ క్రీడ ప్రాంగణాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. క్రీడా ప్రాంగణం అభివృద్ధికి 30 లక్షలు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. పది లక్షల వ్యయంతో చుట్టూ ఇనుప కంచెను ఏర్పాటుచేసి రు. 20 లక్షలతో మైదానంలో కూర్చొని క్రీడలను వీక్షించేలా మెట్ల నిర్మాణం చేయాలని అన్నారు. క్రీడ





మైదానంలో ఆయా రకాల క్రీడలు ఆడేందుకు గాను పలు మౌలిక సదుపాయాల కల్పన కు కృషి చేయాలని అన్నారు. క్రీడా సామాగ్రిని భద్రపరిచేందుకు వీలుగా ఒక మినీ బిల్లింగ్ నిర్మాణం చేసి సోలార్ లైట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. మండల కేంద్రంలోని ఐదు ఎకరాల విస్తీర్ణంతో ఎర్రకుంట చెరువు శికం భూమిని చదును చేసి ఇరిగేషన్ శాఖ నుండి ఎన్ ఓ సి తీసుకొని పలు ప్రభుత్వ కార్యాలయ నిర్మాణం కోసం భూమిని వినియోగించుకోవాలన్నారు. మద్దులపల్లి గ్రామ శివారులో గల రెండు ఎకరాల ఫారెస్ట్ భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని ఎంఎసి బిల్లింగ్ నిర్మాణానికి వినియోగించుకోవాలని కలెక్టర్ భవిష్ మిశ్రా తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో గల కాలి స్థలంలో పళ్ళ మొక్కల పెంపకం, సుందరంగా గార్డెనింగ్ చేపట్టాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, ఎమ్మార్వో నాగరాజు, ఎంపీడీవో అడ్డూరి బాబు, మండల వైద్యాధికారి ఏం మౌనిక, పంచాయతీరాజ్ డి ఈ సాయిలు, ఏ ఈ అశోక్ కుమార్, ఎంపీటీసీ జాడి మహేశ్వరి, కో ఆప్షన్ సభ్యులు అజీజ్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## పివి నరసింహారావు వరంగల్ బార్ సభ్యులే

### భారతరత్న ప్రకటించడం పట్ల న్యాయవాదుల హర్షం

వరంగల్ లీగల్ :ఫిబ్రవరి 15: మేజర్ న్యూస్(సూర్య) భారతదేశ మాజీ ప్రధాని దివంగత పివి నరసింహ రావుకు కేంద్రం ఇటీవల ప్రకటించిన అత్యున్నత పురస్కారం భారతరత్న పట్ల జిల్లా న్యాయవాద సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాద సంఘాలు సమిష్టిగా హనుమకొండ బార్ అసోసియే షన్ హాలు లో గురువారం న్యాయవాదుల సమక్షంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో పలువురు సీనియర్ న్యాయవాదులు మాట్లాడారు. పివి నరసింహారావు వరంగల్ బార్ అసోసియేషన్ సభ్యులేనని వారి వృత్తిపరమైన సేవలను కొనియాడారు. పాములపర్తి వెంకట నరసింహారావు మహోన్నత వ్యక్తిత్వాన్ని, రాజకీయ పరిణతిని, బహుభాషా సంస్కృతిని, వారి రచనలైన సహస్ర ఫణి అనువాద కృతిని వారితో గల ప్రత్యేకమైన పరిచయాన్ని, అనుబంధాన్ని పలువురు సీని యర్ న్యాయవాదులు గుర్తు చేస్తూ ప్రసంగించారు. ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో నేరపిన అంతర్జాతీయ దౌత్యాన్ని, ఆర్థిక సంస్కరణలను, వ్యక్తిత్వాన్ని దేశానికి వారు చేసిన సేవలను కొనియాడుతూ మిఠాయిలు పంచుకుని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వై. శ్యాంసుందర్ రెడ్డి, ఈ. ఆనంద్ మోహన్, ప్రధాన కార్యదర్శులు జి.శ్రీధర్ రెడ్డి ,వై.యాక స్వామి, హనుమకొండ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు దయాన్ శ్రీనివాసన్, హనుమకొండ స్పోర్ట్స్ కల్చరల్ కార్యదర్శి మంద విజేందర్ పటేల్, ఇరు జిల్లాల కార్యవర్గ సభ్యులు, పలువురు సీనియర్, జూనియర్, మహిళ న్యాయవా దులు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కమిషనర్‌గా స్వామి



మరిపెడ,ఫిబ్రవరి 15,మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా ఎన్. వెంకటస్వామి గురువారం బాధ్యతలు స్వీకరించారు. వెంకటస్వామి నర్సంపేట నుంచి బదిలీపై మరిపెడకు రాగా గతంలో ఇక్కడ పని చేసిన రాజు నిజామాబాద్ జిల్లా ఆర్మూరు మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వెళ్లారు. కాగా కొత్త కమిషనర్ కు పాత మేనేజర్ మురళికృష్ణా పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికి పదవీ బాధ్యతలు అప్పగించారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది మర్యాదా పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. కాగా మరిపెడలో మునిసిపల్ మేనేజర్ గా పని చేసిన మురళికృష్ణ పదోన్నతిపై మంచిర్యాల జిల్లా కేతన్ పల్లి మునిసిపాలిటీ కమిషనర్ గా వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆర్వో సంపత్ కుమారు, ఆర్ఐ ఏకలవ్య, వార్డు అధికారులు షేక్ పాషా, జటంగి యాకయ్య, రాములు, రాధిక, ప్రభాకర్, హెల్త్ ఇన్ స్పెక్టర్, బిల్ కలెక్టర్లు అన్సారి, శ్రీను, నాగరాజు, గణేష్ తదితరులున్నారు.

## వన్య ప్రాణుల వేటకు విద్యుత్ తీగలు తగిలిస్తే కఠిన చర్యలు

### డి.ఎస్.పి రామ్మోహన్ రెడ్డి



కాటారం, ఫిబ్రవరి 15, మేజర్ సూర్య న్యూస్: వన్యప్రాణుల వేటకు విద్యుత్ తీగలు తగిలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. వన్యప్రాణుల వేటతో గతంలో సంబంధం ఉన్న 15 మందిని కాటారం తాసిల్దార్ నాగరాజు ముందు కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బైండోవర్ చేశారు. అడవులలో విద్యుత్ తీగల పుచ్చులు వేసి జంతువులను వేటాడుతున్న వారిని గుర్తించిన పోలీసులు హెచ్చరికగా లక్ష రూపాయల పూచికతో 15 మందిని తాసిల్దార్ ముందు బైండోవర్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగార్జున రావు, ఎస్ఐ అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

## చర్చిని కూల్చి, క్రైస్తవులపైన దాడి చేసిన మతోన్మాదులను అరెస్టు చేయాలి.!

### తెలంగాణ పాస్టర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి మరుపట్ల అబ్రహం

హనుమకొండ, ఫిబ్రవరి 15(మేజర్ న్యూస్):చర్చిని కూల్చి, క్రైస్తవులపైన దాడి చేసిన మతోన్మాదులను అరెస్టు చేయాలనీ తెలంగాణ పాస్టర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి మరుపట్ల అబ్రహం ప్రభుత్వాన్ని కోరారు.చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండలం జన్వాడ గ్రామంలో ఉన్నటువంటి మెథడిస్టు చర్చ్ పై దాడి చేసి చర్చిని ధ్వంసం చేస్తూ అక్కడున్నటువంటి క్రైస్తవులపైన కర్రలతో ఇనుప రాడ్లతో దాడి చేసిన మతోన్మాదులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన తెలిపారు. రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుచున్న దాదులను తీవ్రంగా ఖండించారు. తెలంగాణ, వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఉన్న క్రైస్తవులకు, చర్చ్ లకు పూర్తి స్థాయి రక్షణ కల్పించాలనీ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ లోనీ ప్రతి చర్చ్ కి భద్రత కల్పించాలని ఆయన కోరారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.



## అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

### టేకుమట్ల ఎస్.ఐ గట్ల సుధాకర్



టేకుమట్ల ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం చలివాగు, మానేరు వాగు పరిసర ప్రాంతాలలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్ గురువారం హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై గట్ల సుధాకర్ మాట్లాడుతూ టేకుమట్ల మండలంలోని చలి వాగు, మానేరు వాగు,పరివాహ ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణాకు గురవుతుందని, ఉన్న సమాచారం మేరకు చలివాగు పరివాహక ప్రాంతంలో అక్రమ రవాణాకు పాల్పడే వాహనాలు వాగులోకి దిగకుండా జెసిబి తో లోతైన కందకం తవ్వించడం జరిగిందని, టేకుమట్ల చలివాగు మానేరు వాగు సరిహద్దు ప్రాంతంలో వాగులో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని, నిబంధనలు ఉల్లంఘించి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే అట్టి వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని టేకుమట్ల ఎస్ఐ గట్ల సుధాకర్ హెచ్చరించారు.

## గట్టమ్మ దర్శించుకున్న తెలంగాణ స్టేట్ ఎలక్షన్ కమిషన్ సెక్రటరీ అశోక్ కుమార్



ములుగు, (సూర్య ప్రతినిధి) ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్: తెలంగాణ స్టేట్ ఎలక్షన్ సెక్రటరీ అశోక్ కుమార్ గురువారం ఘట్టమతల్లిని దర్శించుకున్నారు. ములుగు జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ) వేణు గోపాల్ ఎలక్షన్ సెక్రటరీ కి స్వాగతం పలికారు. అనంతరం ఘట్టమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారని అధికారులు తెలిపారు.



## వేట కోసం ఎవరైనా వ్యక్తులు విద్యుత్ తీగలు అమర్చినట్లయితే కఠిన చర్యలు

### ఎస్.ఐ దాసరి సుధాకర్



మహా ముత్తారం, ఫిబ్రవరి 15, మేజర్ సూర్య న్యూస్: మండలంలో వన్యప్రాణుల వేట కోసం ఎవరైనా వ్యక్తులు విద్యుత్ తీగలను అమర్చినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మహాముత్తారం ఎస్సై దాసరి సుధాకర్ హెచ్చరించారు. మండలంలోని నిమ్మగూడెం గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులను ఎమ్మార్వో ముందు బైండోవర్ చేశారు.. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అడవి జంతువుల కోసం వేటగాళ్లు అమర్చే విద్యుత్ తీగలతో పంట పొలాలకు పనులకు వెళ్లే రైతులు, మేతకు వచ్చే జంతువులు షాక్కు గురై ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని అన్నారు. మండలంలో గతంలో కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకుని వన్య మృగాలు, అమాయకుల ప్రాణాలు కోల్పోవడం జరిగిందని తెలిపారు. పొలాల చుట్టూ రక్షణ కోసం విద్యుత్ తీగల ఉపయోగించకూడదని, ఎవరైనా వ్యక్తులు ఈ విధంగా కరెంటు తీగలను ఏర్పాటు చేసినట్లు తెలిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై సుధాకర్ తెలిపారు

## ప్రజలను తప్పుదోవ పటిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్‌కు వినతి



భూపాలపల్లి టౌన్ ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ సూర్య: ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ప్రస్తుతం విద్యా సంవత్సరం ముగియక ముందే కార్పొరేట్ ప్రైవేట్ స్కూల్ల యజమాన్యాలు వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్లు మొదలు పెట్టాయని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజకుమార్ అన్నారు. గురువారం అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు కు కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు వివిధ రకాల పేర్లతో మంచి రోజు అనే పేరుతో నర్సరీ నుంచి ఎల్కేజీ వరకు పిల్లల తల్లిదండ్రులకు సీట్ బుక్ చేసుకుంటే రాయితీ కల్పిస్తామని మభ్యపెడుతున్నారు వాస్తవానికి నిబంధనల ప్రకారం ప్రతి స్కూల్లో నిర్ణీత ఫీజుల బోర్డులు ఏర్పాటు చేసి విద్యా సంవత్సరం ముగిశాక వచ్చే విద్య సంవత్సరానికి అడ్మిషన్లు చేసుకోవాలి కానీ నిబంధనలకు విరుద్ధంగా ప్రచారం చేస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని వినతిలో పేర్కొన్నారు. ఇంత జరుగుతున్న జిల్లా అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో కటారం డివిజన్ కార్యదర్శి బొడ్డు కిషోర్ పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీ ఏర్పాటుకు కార్యాచరణ

## డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రవీందర్ నాయక్

ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 15 (మేజర్ న్యూస్): ములుగు జిల్లాలో మంజూరీ అయిన మెడికల్ కాలేజీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్ అన్నారు. గురువారం డీఎంఈ డాక్టర్ శివరామకృష్ణ తో కలిసి ములుగు ప్రభుత్వ దావాఖానలో వైద్య విధాన పరిషత్ కమీషనర్ డాక్టర్ అజయ్కుమార్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీందర్నాయక్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజీకి కావాల్సిన సిబ్బంది, మౌళిక వసతులపై చర్చించారు. అనంతరం డీఎంఈ మాట్లాడుతూ మెడికల్ కాలేజీ ఏర్పాటు కోసం ములుగు ప్రభుత్వ దావాఖానను ఇప్పటికే డీఎంఈకి బదిలీ చేసినట్లు తెలిపారు. కళాశాల ఏర్పాటు కోసం ప్రిన్సిపాల్ను సైతం నియమించామని, ఆయన ఇప్పటి వరకు విధుల్లో చేరలేదని, త్వరలో విధుల్లో చేరాలని ఆదేశించినట్లు తెలియజేశారు. వైద్య విద్యార్థుల కోసం కావాల్సిన మౌళిక వసతులు, టీచింగ్ స్టాఫ్తో పాటు హాస్టల్ నిర్వహణ కోసం జిల్లా కలెక్టర్తో మాట్లాడి భవనాలను సిద్ధం చేయాలని కోరామని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు కోసం తమ శాఖ ద్వారా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. మేడారం మహా జాతర సందర్భంగా మేడారంలో 50 పడకల దావాఖానతో పాటు మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేఎంసీతో పాటు ఇతర ప్రాంతాల నుండి స్పెషాలిటీ



వైద్యులను జాతరలో అందుబాటులో ఉంచి అన్ని విభాగాలలో వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య, దావాఖాన సూపరిండెంట్, డీసీహెచ్ఎస్ డాక్టర్ జగధీశ్వర్, డాక్టర్ పూజారి రఘు, ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సి.ఎమ్.ఆర్. రైస్‌ను త్వరితగతిన అందించాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి15,మేజర్ న్యూస్ (సూర్య): నెలాఖరు లోగా సి.ఎం.ఆర్. రైస్ ను అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదేశించారు.గురువారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో ఆదరపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి 2022-23 వానాకాలం కు సంబంధించి1,56,737 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లర్లు అందించాల్సి ఉన్నందున కలెక్టర్ అధికారులు మిల్లర్స్ తో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత వ్యవధిలో అందించేందుకు రోజువారీ లక్ష్యాలను సాధిస్తూ నివేదిక అందించాలన్నారు.100% లో 90 శాతం పూర్తికాక మిగిలిన 10 శాతం 10919 మెట్రిక్ టన్నులు ఈ నెలాఖరులోగా అందజేయాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్ మిల్లర్లు, సివిల్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు.

# మేడారం భక్తులకు మెరుగైన వైద్య సేవలు

## వనదేవతలకు మొక్కులు

## వైద్య ఆరోగ్యశాఖ హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్



తాడ్వాయి ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ సూర్య: సమ్మక్క సారలమ్మ మహా జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ రవీందర్ నాయక్ అన్నారు. గురువారం సమ్మక్క సారల మ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయనకు డోలు సన్నాయి వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన సమ్మక్క సారలమ్మలకు పసుపు కుంకుమ సీరె,సారె పూలు పండ్లు సమర్పించి మొక్కలు చెల్లించారు. అనంతరం మేడారంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపులను తనిఖీ చేసి మేడారం వచ్చే భక్తులకు ఏ లాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్తగా అన్ని రకాల మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం వైద్యం పొందుతున్న పేషెంట్లను ఆరోగ్య పరిస్థితుల గురించి ఆరా తీశారు. పేషెంట్ ను పరిశీలించి పరిస్థితుల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలోవైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ శివప్రసాద్, డి ఎమ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య, డి సి హెచ్ డాక్టర్ జగదీశ్వర్,ఎటూరు నాగారం సూపరెంటెంట్ డాక్టర్ సురేష్, ప్రేమ్ సింగ్, ప్రసాద్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం



## రైతుకు మద్దతు ధర ఆరు గ్యారెంటీలో అమలు

## పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్

ఆత్మకూర్ :ఫిబ్రవరి 15, (సూర్య న్యూస్): కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రాగానే స్వామినాథన్ సిఫారసులు అమలు చేస్తూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధర గ్యారెంటీ కల్పిస్తామని రాహుల్ గాంధీ హామీ ఇవ్వడం జరిగిందని దీనికి దేశవ్యాప్తంగా రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఆత్మకూర్ కిసాన్ మండల అధ్యక్షుడు రేవూరి జయపాల్ రెడ్డి ఆధ్వ ర్యంలో గురువారం మండల కేంద్రంలో రాహుల్ గాంధీ కి రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి రైతు సోదరులు పాలాభిషేకం చేయడం జరిగింది స్వీట్లు పంచడం జరిగింది. రేవూరి జయపాల్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో రైతు సోదరులందరూ కాంగ్రెస్ పార్టీని గెలిపిం చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఏ సి ఎస్ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్ అంజలి రమేష్. పెరుమండ్ల శ్రీనివాస్ రేవురి గిరిధర్ రెడ్డి. రైతు నాయకులు ఎర్ర తిరుపతిరెడ్డి. ఎండి మహమ్మద్. గంటా రాజిరెడ్డి .ఏరుకొండ రంజిత్ . శ్రీశైలం .రాకేష్ .సిరపుర వేణు. సదయ్య. రైతులు తదితరులుపాల్గొన్నారు.

# ఘనంగా సేవాలాల్ మహారాజ్ 285వ జయంతోత్సవం



కురవి పిబ్రవరి 15, మేజర్ న్యూస్ (సూర్య): బంజారా ఆరాధ్య దైవం సద్గురు సేవలాల్ మహారాజ్ 285వ జయంతి పురస్కరించుకొని బహుజన్ సమాజ్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గం అధ్యక్షులు భాషిపంగు మహేందర్ ఆధ్వర్యంలో కురవి మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బియస్పి మహబూబాబాద్ జిల్లా ఇంచార్జి యల్.విజయ్ కాంత్ పాల్గొని సద్గురు సంతు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు ఆర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థిర నివాసం లేని బంజార జాతిని మేలుకొలిపి స్థిరనివాసం ఏర్పాటు చేసుకోవాలని,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని జీవహింస చేయవద్దని సేవాలాల్ మహారాజ్ హితబోధ చేశారని ఆయన అన్నారు.సేవాలాల్ మహారాజ్ భోదనలే స్ఫూర్తి గా తీసుకుని బహుజన్ సమాజ్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీను, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఐతం ఉపేందర్, నియోజకవర్గ ట్రెజరర్ పోలేపాక ప్రవీణ్ కుమార్ ,మరిపెడ మండల మహిళా కన్వీనర్ ఆలావత్ ప్రమీలనాయక్, అజ్మీరా బద్రు నాయక్, హలావత్ రంజిత్ నాయక్, బివిఎఫ్ నాయకులు గులగట్టు పుష్ప రాజ్ తదితరులు పాల్గొన్నారు.